1
నవతెలంగాణ
నల్లగొండ
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

కాక, పీవీ.రావు వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-నకిరేకల్

మాల మహానాడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కురువృద్ధుడు గడ్డం వెంకటస్వామి, మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక మెయిన్‌సెంటర్‌లో వారి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు గండమళ్ళ లక్ష్మీనారా యణ, బొప్పని కిషోర్, యాదగిరి, నాగేల్లి వెంకటయ్య, విజయ్, శుభోదయ, విజయ్, కిషోర్, శ్రీనివాస్, మల్లయ్య, జగన్ పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించండి

- చైర్మెన్‌కు వివేకానంద కాలనీవాసుల వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నార్కెట్‌పల్లి అద్దంకి బైపాస్ నుండి వివేకానంద కాలనీకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వివేకానంద కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్‌కు వినతి పత్రం సమర్పించారు. బైపాస్ నుండి కాలనీకి వెళ్లేందుకు ప్రస్తుతం మట్టి రోడ్డు ఉందని దాని వెంటనే పొలాలకు నీళ్లు వెళ్లే కాల్వ ఉందని చెప్పారు. అతి కాలువ వెడల్పును తగ్గించడం వల్ల సాగునీరు విడుదలైన సమయంలో కాలువ నీరు రోడ్లపైకి వచ్చి చేరుతుందని దానివల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. శాశ్వత రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి కాలనీవాసుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కాలనీవాసులు నాగు నాయక్, అసోసియేషన్ అధ్యక్షులు బిక్షమయ్య సైదాచారి, కేఎల్ రాజు, అలివేలు, తులసిరామ్, మనోహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తే నాయకునిగా గుర్తింపు

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నాయకులుగా ఎన్నికైన వారు ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తే గుర్తింపు తానంతట అదే వస్తుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆర్యవైశ్య సంఘం నల్గొండ జిల్లా నూతన కమిటీ పదవి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం స్థానిక బండారుగార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఆర్య సంఘ భవన నిర్మాణం కోసం ఆర్యవైశ్య నాయకులు అడిగిన ఎకరం స్థలాన్ని ప్రభుత్వపరంగా ఇప్పించడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాలువ సుజాత సహకారంతో ప్రభుత్వం నుండి ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం కూడా పేద ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు.రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ ఎన్నికైన సంఘం సభ్యులు సంఘం పటిష్టతతో పాటు ఆర్యవైశ్య పేదలకు సహకార అందించడానికి పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో కమిటీలు. వేయాలన్నారు. ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు తెలుకుంట్ల



చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం కృషి చేస్తూ సంఘం బలోపేతానికి పనిచేస్తానన్నారు. ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్యవైశ్య పేద మహిళల ల సంక్షేమానికి అభివృద్ధికి పని చేస్తామని ప్రభుత్వపరంగా కావాల్సిన అవసరాలను తీర్చడానికి కృషి చేస్తామన్నారు.తక్షణ మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాలువ సుజాత, ఆర్యవైశ్య మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద,సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, నూతన అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్, కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్,అదనపు కార్యదర్శి నాల్లవెంకటేశ్వర్లు, కోశాధికారి జయిని రాములు,మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ భార్గవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నరసింహ, ఆర్యవైశ్య పొలిటికల్ కమిటీ చైర్మెన్ ఆగిరి వెంకటేశం ,మాజీ అధ్యక్షులు వీరెల్లి కృష్ణయ్య, తెలుకుంట్ల జానయ్య, కాసం శేఖర్,బండారు కుశలయ్య, రేపాల భద్రాద్రి రాముడు ,సోమ శ్రీనివాస్, సోమ దీప్తి, మురారిశెట్టి నందిని, సోమ హైమావతి, మిట్టపల్లి కళావతి, తేలుకుంట్ల జానయ్య ,పానుగంటి మల్లయ్య, తెల్ల జవహర్, నాయకులు బుక్క ఈశ్వరయ్య రాయపూడి భవాని, ఆర్య సంఘ నాయకులు నాంపల్లి నరసింహ, ఓరుగంటి పరమేశ కసంశోభ,ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సహాయ కార్యదర్శులు తిరునగర్ నాగలక్ష్మి ,రాయపూడి భవాని, వీరవల్లి పద్మ ,వనమాహైమా, అరుంధతి,గుమ్మడి గీత, యువజన విభాగం గుండా నాగరాజు, నేలన్టి వెంకటరమణ కలకుంట్ల రవికుమార్,కొత్త మాస్ నవీన్‌కుమార్ ,కమిటీ చైర్మెన్లు వీరెల్లి సతీష్ సోమ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చదరంగం పోటీలతో మేధోవికాసానికి పదును

- జిల్లా స్థాయి చెస్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

చదరంగం పోటీతో మేథో వికాసానికి పదును పెడుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో ఆదివారం ఐఎంఏ భవనంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొనగా అండర్ 19లోపు ప్రతి విభాగంలో గెలిచిన ముగ్గురిని బహు మతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. భోజన వసతిని రాజేందర్ కిరాణం యజమాని రాజేందర్ కల్పించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ డైమండ్ శ్రీనివాస్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ రామకృష్ణ, మాశెట్టి గీత (డైమండ్) అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి అంకిత గౌడ్, అరవింద్, లక్ష్మీ ప్రియ, కౌన్సిలర్ రామకృష్ణ, కాంగ్రెస్ నేత సాగ జలంధర్ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్, ఎస్.వి. మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులను ఇబ్బంది పెడితే ఊరుకోం

- ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని ఆర్యవైశ్యులను ఇబ్బందులు పెడితే ఊరుకోబోమని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్ రోడ్డుపై ఆర్యవైశ్య మహిళ విభాగం నాయకురాలు రాయపూడి భవానికి చెందిన స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వే నెం.711/అ లో 2012లో 22గుంటల భూమిని కొనుగోలు చేసిందని దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఎల్ఆర్ఎస్, ఇంటి నెంబర్లు అన్ని అనుమతులు ఉన్నాయన్నారు. అందులో ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ అధికారులు బలవంతంగా ఫెన్సింగ్‌ను కూల్చివేయడతో రూ.6లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా రాజకీయ కక్షతో ఫెన్సింగ్‌ను కూల్చడం సరికాదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భార్గవ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాల ఉప్పల శారదా, ప్రధాన కార్యదర్శి నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మీ, రాష్ట్ర నాయకులు చింతల రవి, అదిరి వెంకటేశ్వర్లు, రాయపూడి భవాని, రాయపూడి ఉమాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే బషీర్

నవతెలంగాణ-పెద్దవూర

అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వము గుర్తించి వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారికి కూడా కార్డులు అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే బషీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్వేదలలో అసంఘటితరంగా కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంఘటిత రంగంలో లక్షలాదిమంది కార్మికుల పనిచేస్తున్నారని సీజనల్ వైస్‌గా మాత్రమే వీరికి దొరుకుతుందని పనిలేని సమయాలలో వీరికి నిరుద్యోగ భృతి నెలకు రూ.10వేలు అందించాలని



డిమాండ్ చేశారు. వీరందరికీ కూడా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని తక్షణమే అసహ్యత రంగా కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాటావత్ రవి నాయక్, బగ్గు నాయక్, సేవానాయక్, రామావత్ లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ చబూత్ర

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణ కేంద్రంలో డీఎస్పీ శివ రాంరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి ఆపరేషన్ చబూత్ర కార్యక్రమం నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు రోడ్లమీద వాహనాలపై తిరుగుతున్న 150 మందిని పట్టుకుని వందకు పైగా బండ్లను సీజ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, సేవించే వారిని పట్టుకోవడానికి ప్రత్యేకంగా నార్కోటిక్ ట్రెండ్ డాగ్‌ను తెప్పించి పట్టుకున్న వాహనాలను తనిఖీ చేయించారు. పట్టుకున్న వారందరిని నకరేకల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం తెల్లవారు



జామున మూడు గంటలకు వదిలేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారిని మాత్రం వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్, శాలిగౌరారం సర్కిల్ పరిధిలో ఉన్న సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

డిసెంబర్ 28,29,30వ తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో టీఎస్ యూటీఎఫ్ ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్‌చారి కోరారు. ఆదివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఆవరణలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే.శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారనీ తెలిపారు.



సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, నల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, నలపరాజు వెంకన్న, గిరి,యాదయ్య, పగిళ్ల సైదులు, కొమ్రరాజు సైదులు, గిరి, యాదయ్య, రాగి రాకేష్, కే.శ్రీను, పి జయసాగర్, కే.రవికుమార్, రఫీ, కిషోర్, వేణుగోపాల్, నగేష్, హరికృష్ణ, చక్రపాణి,చంద్రశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మెడిటేషన్‌తో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-పెద్దవూర

మెడిటేషన్ చేయడం ద్వారా 10వ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చుని ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలకృష్ణ, ప్రిన్సిపాల్ బాలాజీనాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెడిటేషన్ పై అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొంటే ఉన్నత రంగాల్లో కూడా అంతే స్ట్రాంగ్‌తో ముందుకు పోవచ్చని అందుకే ప్రతి విద్యార్థి తరగతి గదిలో టీచర్ చెప్పే ప్రతి మాటను వినాలన్నారు. 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థికి 10 పాయింట్స్ సాధించాలనే పట్టుదల, కృషి ఉండాలని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. కానీ పరీక్ష సమయానికి అనుకొన్న మార్కులు రాలేదని బాధకూడా పడుతుంటారన్నారు. 10వతరగతిలోకి అడుగుపెట్టినప్పటి నుండే ముందు చెడు అలవాట్లు మానుకోవాలన్నారు. ఎందుకంటే 10



వతరగతి అనేది పునాది లాంటిదని పునాది ఎంత గట్టిగా వేసుకొంటే దానిపై ఎన్ని భవనాలు అయిన కట్టుకోవచ్చని తెలిపారు. అందుకే ప్రతి విద్యార్థి తరగతి గదిలో టీచర్ చెప్పే ప్రతి మాటను విని, వారు చెప్పే సూచనలను పాటించాలన్నారు. టీచర్ చెప్పే టాపిక్‌ను ఎప్పటికప్పుడు రీహార్సిల్ చేసుకుంటే అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించవచ్చని అలాగే టీచర్ చెప్పే ప్రశ్నలను అర్థం చేసుకోని ప్రశ్నకు తగ్గట్టు జవాబు రాయడం నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి ట్రిప్స్ పాటించినప్పుడే మీరు అనుకొన్న మార్కులు సాధించడానికి వీలవుతుంని విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు.

'దళితుల ఐక్యత కోసం పోరాడిన మహనీయుడు పీవీ రావు'

నవతెలంగాణ-నాగార్జునసాగర్

దళితుల ఐక్య పోరులో అసువులు బాసిన మహనీయుడు పీవీరావ్ అని మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి కోటేశ్వరరావు నందికొండ మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్ పయర్ల బాబురావు



అన్నారు. ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీరు మాల మహానాడు నాయకులతో కలిసి ఆదివారం మాలమహానడు వ్యవస్థాపకులు స్వర్గీయ పీవీ రావ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం, దళిత హక్కుల పరిరక్షణకోసం ఉద్యోగంతో పాటుగా జీవితాన్నే త్యాగం చేసిన పీవీరావ్ చిరస్మరణీయుడన్నారు. అంబేద్కర్, పూలే, పీవీరావ్ ఆశయ సాధనకు దళితులందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పీవీ రావ్ అమర్ రహే, కొనసాగిస్తాం పీవీ రావ్ ఆశయాలను అంటూ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రకాష్, కార్యదర్శులు రవీంద్ర భూపతి, యాళ్ళ విజయ్, నాయకులు వెంకటసుబ్బయ్య, నాగేందర్, కన్నా, జంగా శ్రీను, జంగా ప్రేమ్‌కుమార్ బొంత విజయ్ కుమార్ పాల్గొన్నారు.



ప్రైమ్ అకాడమీలో మ్యాథమెటిక్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రపంచ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని మెటిల్ల పాఠశాలలో ప్రైమ్ అకాడమీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు వ్యాసరచన, స్పీచ్ వంటి పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏర్కొండ రాము, అకాడమీ నిర్వాకులు కాల్మారి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు మ్యాథమెటిక్స్‌లో పట్టు సాధించాలని శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, అనంతలక్ష్మి, వంశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో దీపక్ ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని 22వ వార్డుకు చెందిన గోపిశెట్టి సతీష్ నర్మద దంపతుల బాలుడు గోపిశెట్టి దీపక్‌నాయుడు ఇటీవల హైద్రాబాద్ గాడియన్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-11 ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటి రామ్‌చరణ్‌తో కలిసి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా జాతీయ క్రీడాకారుడు ప్రియాష్టు రాజనల్ చేతుల మీదుగా పతకాన్ని అందుకున్నాడు. పతకం సాధించిన దీపక్‌నాయుడును పట్టణ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు పగిడిమర్రి గోవర్ధనచారి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై నేటికి స్పష్టత ఇవ్వని ప్రభుత్వం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నేటికి బీసీ రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడంతో గ్రామపంచాయతీల్లో వార్డు ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న వీసీ అభ్యర్థులకు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, గోవాడ కిరణ్, అనిల్స్ సైదులు, రమేష్, ఉపేందర్, రాంబాబ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన జాలచిన మల్లయ్య ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. ఆదివారం బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గోడేటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లెద్దు లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, నాయకులు పెరుమళ్ల నాగయ్య, కందికంటి పిచ్చయ్య, పూల శ్రీకాంత్, నకిరేకంటి అంజయ్య, బొల్లెద్దు అంజయ్య, గుండాల సోమయ్య, గాదరి రాఘవులు, కందికంటి యల్లయ్య, కందికంటి రమేష్, వల్కీ సైదులు, కంచర్ల ఈశ్వరాచారి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పద్యనాటక పోటీల్లో 4 అవార్డులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

శివాని ఆర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆహ్వాన పద్య నాటిక పోటీలు భావనపల్లి పరమేష్, పాండవుల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈనెల 13వ తేదీన మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం రావణ పద్య నాటకం ప్రదర్శించారు. పై నాటకో త్సవాలలో భాగంగా 20న బహుమతి ప్రధానోత్సవంలో 'రావణ' నాటకానికి నాలుగు బహుమతులు ఉత్తమ జ్యూరీ అవార్డు ప్రకటించారు. ఉత్తమ నటుడిగా బోయినపల్లి భుజంగరావు, ఉత్తమ సహాయ నటులుగా పుల్లాభట్ల వెంకట లక్ష్మీనారాయణశర్మ, ఉత్తమ సంగీతం సురభి కొండలరావు, వ్యక్తిగత ఉత్తమ జ్యూరీగా కంబాల శ్రీనివాస్, ఉత్తమ జ్యూరీ నాటకం రావణగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు పులి కృష్ణమూర్తి శర్మ నాటిక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు తడకమళ్ళ రామచందర్ రావు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి

నవతెలంగాణ-హాలియా

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18000గా నిర్ణయించి వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా



ఈనెల 15 నుండి 31 వరకు జరిగే జీబుజాత ఈ నెల 25 నల్గొండకు చేరుకుంటుందని ఆ జాతకు ఆశా కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఆషాల సేవలు మరువలేవని కరోనా సమయములో ప్రాణాల సైతం లెక్క లేకుండా ప్రజలకు సేవ చేశారని మీరు సమస్యలను పరిష్కరిస్తామని విస్మరించారని ప్రతిపక్షంలో ఉన్న నేడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.18000 అమలు చేస్తారని వాగ్దానం చేసి నేడు పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తపరిచారు తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించి పీఎఫ్ ఈఎస్ఐ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో డిమాండ్ చేశారు. ఆశా జాతకరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ జహీరా, లక్ష్మీ, పార్వతి, ఇందిరా పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మేక మృతి

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన గంగుల రామకృష్ణకు చెందిన మేక ఆదివారం విద్యుద్ఘాతంతో మృతి చెందింది. గ్రామ శివారులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేతమేస్తుండగా వైర్ తాకి మేక మృతి చెందింది.అధికారులు స్పందించి తనకు ఆర్థికసాయం అందించాలని రామకృష్ణ అభ్యర్థించారు.

శివ శక్తి అగ్రో రైస్ ఇండస్ట్రీ ప్రారంభం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శివశక్తి అగ్రో రైస్ ఇండస్ట్రీని ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీ యాజమాన్యం బృందం, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

గ్రామీణ హమాలీలకు ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామీణ హమాలీ కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీఐటీయూ మండల కమిటీ సభ్యులు ఎస్ కే భషీర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రవి నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలం లోని పర్వేదుల గ్రామంలో సీఐటీయూ యూనియన్ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు.

'వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మాజీ కేంద్ర మంత్రి, సీడబ్ల్యూసీ మెంబర్ గడ్డం వెంకటస్వామి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు అన్నారు. ఆదివారం గడ్డం వెంకటస్వామి 10వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించగా మాజీ ఐఎఎస్, మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి.రావు 19వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, నాయకులు గాజుల పున్నమ్మ, బొప్పని నాగేష్, పెరుమాళ్ల ధనమ్మ, శోభా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com



యువత క్రీడల్లోనూ రాణించాలి

- టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని వారు చదువుతో పాటూ క్రీడల్లోనూ రాణించాలని టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వైట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుండి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటో లోగోతో కూడిన టీ షర్ట్స్ ను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొంది జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రామసాని రమేష్ నాయుడు, మండల కార్యదర్శి ఇమామ్ సార్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

అధికారికంగా వెంకటస్వామి వర్ధంతి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.రాంబాబు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ వొ సుదర్శన్ రెడ్డి, టియన్ జిఒ కార్యదర్శి దున్న శ్యామ్, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు.. అప్‌లోడ్ సమస్య

- ప్రజాపాలనలో దరఖాస్తు-యాప్‌లో కొందరివి అప్లోడ్ కానీ వైనం
- పట్టణాల్లో సర్వర్ మొరాయింపులు
- సర్వేయర్లకు తప్పని తిప్పలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులు



నవతెలంగాణ-సూర్యాపేట

పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం దరఖాస్తుల అప్లోడ్ సమస్యలతో అస్తవ్యస్తంగా మారుతోంది. అనేక మంది లబ్ధిదారులు ప్రజాపాలన దరఖాస్తులలో ఇండ్లు లేవని, స్థలం కావాలి అని తమ పత్రాలు సమర్పించినప్పటికీ, డేటా ఎంట్రీ తప్పిదం వల్ల అవి ఆన్‌లైన్ సిస్టమ్‌లో నమోదు కాకపోవడం, వారి పేరు లిస్ట్‌లో యాప్‌లో రాకపోవడంతో నిరుపేదలు ఇబ్బంది పడుచున్నారు. అధికారుల అలసత్వం కారణంగా పథకం ప్రయోజనాల నుంచి మిగిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో కొన్ని సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది తమ వివరాలు సరిగా అప్లోడ్ కాలేదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత దరఖాస్తులు పరిగణనలోకి రాకపోవడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.



ప్రజాపాలనలో 3,09,068 మంది దరఖాస్తులు..

తొలి విడతలో 14,000 ఇండ్లు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తులను స్వీకరించింది. జిల్లాలో దాదాపు 3,09,068 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గ్రామీణ ప్రాంతంలో 2,50,684 మంది, అర్బన్ ప్రాంతంలో 58,378 మంది ఉన్నారు. ఈ పథకం కింద పూర్తి రాయితీతో రూ.5 లక్షలు మంజూరు చేయనుంది. నిర్మాణ దశలనుబట్టి బిల్లు విడుదల చేస్తారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడాదికి 3,500 ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ లెక్కన జిల్లాలో ఉన్న సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాలకు 3,500 చొప్పున 14,000 ఇండ్లు మంజూరు కానున్నాయి. ఇదిలా వుండగా ఇటీవలే ప్రత్యేక యాప్ ద్వారా ఇంటింటికి అధికారులు సర్వే చేస్తున్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి యాప్‌లోకి అప్లోడ్ చేస్తున్నారు. కాగా ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న కొందరివి యాప్‌లో కనిపించకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

తమ దరఖాస్తులను ప్రజాపాలనలో సరిగ్గా అప్లోడ్ చేయక పోవడంతో తాము అర్హులైనప్పటికి నష్ట పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని అన్నాదురైనగర్‌కు చెందిన దండి సునీత ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేయడం జరిగింది. కాగా అధికారుల అలసత్వంతో ఆమె దరఖాస్తు అప్లోడ్ చేయక పోవడంతో యాప్ సర్వేలో ఆమెకు సంబంధించిన వివరాలు కనిపించకుండా పోయాయి. భర్తను కోల్పోయి కుటుంబ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్న తనకు న్యాయం చేయాలని ఆమె అధికారులకు మొర పెట్టుకుంది. ఇలాంటి సమస్యలు జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ఎక్కడా కూడా హెల్ప్ సెంటర్లు పెట్టక పోవడంతో పాటు తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయక పోవడంతో లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

అప్లోడ్ లోపాలతో లబ్ధిదారుల అవస్థలు

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అప్లికేషన్ల అప్లోడ్ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. దరఖాస్తు చేసిన వారిలో కొందరి వివరాలు ఇంకా సిస్టమ్‌లో నమోదు కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పథకానికి పెద్ద సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, తగిన పత్రాల సక్రమ అప్లోడ్ లేకపోవడం, సాంకేతిక లోపాలు, స్థానిక అధికారుల నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల కొన్ని దరఖాస్తులు ఇంకా డేటాబేస్‌లో నమోదు కాలేదని తెలుస్తోంది. ఒక లబ్ధిదారుడు మాట్లాడుతూ, "మేము అన్ని పత్రాలు సమర్పించాము. కానీ అప్లోడ్ కాలేదని అంటున్నారు. ఇప్పుడు మేము పథకం లబ్ధిని పొందలేకపోతున్నాం. ఇది మా లాంటి పేదలకు నష్టం," అని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కుటుంబాలు పథకానికి అర్హత పొందినా, వారి వివరాలు సిస్టమ్‌లో లేకపోవడంతో పథకం ప్రయోజనాలను పొందలేక పోతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు తిరగడం, అధికారుల దగ్గర సపోర్ట్ లేకపోవడం లబ్ధిదారులను మరింత అవస్థకు గురి చేస్తోంది.లబ్ధిదారులు తమ ఆధార్, రేషన్ కార్డు వంటి పత్రాలు సక్రమంగా సమర్పించినా సంబంధిత అధికారులు అప్లోడ్ చేయకపోవడం ప్రధాన కారణమని తెలుస్తోంది. పత్రాలు అప్‌లోడ్ కాలేదు అనే కారణంతో వారి దరఖాస్తులు ప్రక్రియలోకి రాకుండా ఆగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యతో సర్వే ఆగిపోతుంటే.. పట్టణాల్లో సర్వర్ మొరాయిస్తుండటంతో సర్వే సాఫీగా జరగడం లేదు. ప్రస్తుతం సాంకేతిక సమస్యలతో ఒక్క రోజులో మూడు,నాలుగు కుటుంబాల వివరాలు నమోదు చేయడమే పెద్ద సవాల్?గా మారింది. లబ్ధిదారుల గుర్తింపునకు సర్వేయర్లు నేరుగా అర్హుల ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్న నేపథ్యంలో యాప్? లో సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వం సర్వే కోసం ప్రత్యేకంగా ట్యాబ్ లు ఇవ్వకుండా సర్వేయర్ల మొబైల్ ఫోన్ లలోనే యాప్ లింక్ ను డౌన్లోడ్ చేయించారు.దీంతో సర్వేయర్లు తలలు పట్టుకుని తిప్పలు పడుతున్నారు.సర్వే చేస్తున్న సమయంలో ఫోన్ రింగ్ కాగానే ఒక్కక్కసారి సర్వర్ ప్రాబ్లమ్ తో ఆరోజు మొత్తం కూడా సర్వే కానీ పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో నెలకొంది. కాగా ఈనెల చివరి వరకు సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన విషయం తెల్సిందే. మరి ఈ క్రమంలో జిల్లాల్లో ఈనెల చివరి వరకు సర్వే పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్న అధికారులకు, ప్రస్తుతం యాప్?తో ఎదుర్కొంటున్న ఇబ్బందులతో గడువు పెంచాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

దృశ్యం సినిమా తరహాలో వ్యక్తి హత్య !



- సినీ పక్కీలో ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడలో దృశ్యం సినిమా తరహాలో ఓ వ్యక్తి హత్యకు గురైన ఘటన చోటుచేసుకొని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గతేడాది ఖననం చేసిన మృతదేహాన్ని కొమరబండ సమీపంలో రీ-పోస్టుమార్టం నిర్వహించారు. వివరాల్లోకెళితే.. పట్టణ పరిధిలోని బాలాజీనగర్ సమీపంలోని ఆర్కే మేజర్ కాల్వలో 20 నెలల క్రితం ఓ మృత దేహం కొట్టుకొని రావడంతో పట్టణ పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిదిగా కేసు నమోదు చేసి కోమరబండ శివారులోని చెరువు సమీపంలో ఖననం చేశారు. కాగా, శుక్రవారం ఆ మృతదేహాన్ని తిరిగి బయటకు తీసి రీపోస్ట్ మార్టం నిర్వహించారు. చనిపోయిన వ్యక్తిది హైదరాబాద్ కావడంతో అతని బంధువుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన అక్కడి పోలీసులు.. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మృతుడు హైదరాబాద్లోని బోరబండకు చెందిన వివాహితుడు కుమార్(35) ఓ బాలికను ట్రాప్ చేసి అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటంతో ఆమె తల్లిదండ్రులు, బంధువులు దాడి చేశారు. ఈ దాడిలో కుమార్ మృతిచెందడంతో నిందితులు మృతదేహాన్ని మునగాల మేజర్ కాల్వలో వదిలి వెళ్లారు. నీటి ప్రవాహానికి బాలాజీ నగర్ కాల్వలోకి కొట్టుకు రావడంతో పట్టణ పోలీసులు గుర్తుతెలియని వ్యక్తిగా గుర్తించి ఖననం చేశారు. అసలు విషయం తెలియడంతో తిరిగి రీపోస్ట్మార్టం నిర్వహించారు. సినీ కథలో జరగాల్సిన ఘటనలు నిజజీవితంలో జరగడంతో ప్రజలు ఒకింత ఆందోళన గురైనారు.

40ఏండ్లుగా పరిశ్రమ అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర

- ఎన్సీఎల్ ఎండి కలిదిండి గౌతమ్

నవతెలంగాణ-మఠంపల్లి



నాలుగు దశాబ్దాలుగా నాగార్జున సిమెంట్ పరిశ్రమ అభివృద్ధిలో కీలకపాత్ర కార్మికులదేనని పరిశ్రమ ఎండి కలిదిండి గౌతం అన్నారు. పరిశ్రమ స్థాపించి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పరిశ్రమలో వార్షికోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఏడాదికి 190 మిలియన్ టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతుందని, వినియోగంలో కేవలం 180 మిలియన్ టన్నులు మాత్రమే అన్నారు. దీంతో పరిశ్రమలు ప్రస్తుతం కొంత సంక్షోభంలో ఉన్నాయన్నారు. ఏ దాదిలో తిరిగి పుంజుకుంటాయని ఆశాభాగం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పరిశ్రమలకు సహకారం అందిస్తున్నాయని, ప్రభుత్వ రంగ నిర్మాణాలు మొదలైతే కొంత ఊరట ఉంటున్నారు. పరిశ్రమ పరిధిలోని మట్టపల్లి, సుల్తాన్పూర్ తండా, గుండ్లపల్లి, రామచంద్రపురం తండా తదితర గ్రామాల్లో సామాజిక బాధ్యతలో భాగంగా తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు.పరిశ్రమకు రైల్వే లైన్ కొరకు భూసేకరణ జరుగుతుందని, ప్రభుత్వం నుండి శాఖ పరమైన అనుమతుల కోసం పంపామన్నారు.ఇటీవల నాలుగవ మైనింగ్ లీజుకు వేలం పాటలో రావడం సంతోషదాయకమన్నారు. ఈసందర్భంగా 30 సంవత్సరాల పైన పరిశ్రమంలో పనిచేసిన కార్మికులకు అవార్డులు అందించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథి సుబ్బరాజు, ఈడిలు ఉత్కల్ గొరాడియ, రూప, పరిశ్రమ ఉన్నతాధికారులు చంద్రశేఖర్, రఘువర్మ హరీష్ రావు, కమలేష్, హేమచంద్రబాబు, హిరాల్, చక్రధర్, రఘువర్మ, సతీష్, దస్తగిరిరెడ్డి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కేశవరాజు, శ్రీనివాసాచర్యులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆరాధన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పలమ్మ తల్లి పండుగ పూజలు ఉప్పలమ్మ తల్లి దీవెనలతో రవాణా, వర్తక, వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, విద్య, ఉపాధి రంగాలు సుభిక్షంగా ఉండాలని పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పలమ్మ తల్లి పండుగ సంధర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు కోదాడ ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు. ప్రతి ఏడాది ఉప్పలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తున్న లారీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ ఎలమందల నరసయ్య, సిహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు,సామినేని ప్రమీల, వెంకటనారాయణ, దొంగరి శ్రీను, విలాస కవి నరసరాజు, అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట



సర్వ మానవాళికి రక్షకుడు యేసు ప్రభువని ఆయన బోదనలు ప్రపంచానికి ఆదర్శణీయమని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బాలెంల కృష్ణ ,ప్రమీల దంపతుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి 13వ వార్డు గాంధీనగర్ ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి మానవుడు ఇతరులపై ప్రేమ, కరుణ చూపాలని ప్రతి ఒక్కరు శాంతిమయంగా కరుణామయులై జీవితాలు గడపాలని తెలిపాడన్నారు. మానవులను పాపాలను తొలగించేందుకే యేసుక్రీస్తు భూవిపైకి దిగి వచ్చాడన్నారు. క్రైస్తవ జనులంతా భక్తి శ్రద్దలతో యేసుక్రీస్తును ఆరాధిస్తూ క్రిస్మస్ వేడుకలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలన్నారు. బాలెంల కృష్ణ ప్రమీల దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ప్రభువుపై వారికున్న ప్రేమ, భక్తికి నిదర్శనమన్నారు. అనంతరం 50 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పెద్దపంగు పూర్ణశశికాంత్, విజయ రెశిష్టు, ఎలియా ఫాస్టర్, యేసురాజు తదితరులు పాల్గొన్నారు.

68వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు వెన్నెల ఎంపిక



నవతెలంగాణ-చిలుకూరు

68వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు బెల్లంకొండ వెన్నెల తనను ఎంపిక చేసినట్లు ఆదివారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం అండర్ 19 కబడ్డీ విభాగంలో ప్రతిభ కనపరచడంతో తనను జనవరి 2వ తారీఖున భోపాల్‌లో జరిగే జాతీయస్థాయి క్రీడలకు సెలెక్ట్ అయినట్లు ఆమె తెలిపారు చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన బెల్లంకొండ వీరయ్య తండ్రి సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి ప్రస్తుతం కోదాడ ఆర్టీసీ డిపోలో బస్సు డ్రైవర్‌గా పని పనిచేస్తున్నారు తన బిడ్డ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంపై ఆర్టీసీ డిపో మేనేజర్ వైస్ మేనేజర్ ఆర్టీసీ కార్మికులు తోటి ఎంప్లాయిస్ చిలుకూరు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు క్రీడాకారులు వెన్నెలకు అభినందనలు తెలిపారు. మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగి జాతీయ స్థాయికి ఎంపీ కావడంపై పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

పీవీ. రావు వర్ధంతి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల మాలమహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు, దివంగత నేత పివి రావు 19వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ పూలే చౌరస్తాలో మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలల కోసం మహెూన్నత ఉద్యమాన్ని నడిపి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరు లో డిల్లీ లో ప్రాణాలు వదిలినారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు పెరమళ్ళ జానీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గంట లక్ష్మణ్, మాజీ నియోజకవర్గ కన్వీనర్ మద్దెల దానయ్య, మద్దెల ప్రభుదాస్, భాస్కర్,గంట సాల్మన్, గద్దె దిలీప్, పెరుమళ్ళ జాన్సన్, గోపాసి రమేష్ ,కాటమల్ల జీవరత్నం, సాంసన్, చింతపల్లి రవి, రంజిత్, జాన్సన్, కర్నెవెంకటేష్, గంట రవి, దావీద్, అరుణ్, దీప్, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు చేయడం బాధాకరం

నవతెలంగాణ-మునగాల

పార్ములా ఈ కార్ రేసు నిర్వాహణలో అవకతవకలు జరిగాయని మాజీ ఐటి మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు చేయటం బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుపాముల సింగిల్ విండో చైర్మెన్ వల్లపురెడ్డి రామిరెడ్డి అన్నారు. ఆదివారం నవతెలంగాణతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నందుకే ప్రభుత్వం ఆయన పై కక్ష పూరి తంగా వ్యవరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దా నాల ను అమలు చేయకుండా బిఆర్ఎస్ నాయకుల పై కావాల ని కేసులు మోపటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణ మాఫీ కాలేదని గుర్తుచేశారు. రైతులందరికి రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు 2500 ఇవ్వాలని, వృద్దులకు 4వేల పెంక్షన్ అందించాలని సూచించారు. ఎన్ని కలకు ముందు ప్రజల కిచ్చిన హా మీలను అమలు చేయాలని ఆ యన కోరారు.

రింగు బాలయ్య మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

నవతెలంగాణ-అర్వపల్లి



కాంగ్రెస్ పార్టీకి బాలయ్య మృతి తీరని లోటు అని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకులు రింగు బాలయ్య మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి 10000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు అదేవిధంగా కాంగ్రెస్ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసిర్‌గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో బింగి కృష్ణమూర్తి ఆకారపు శ్రీనివాస్, బొల్లం సైదులు మండల ప్రవీణ్ మామిడి రాజు గొల్ల వేణుగోపాల్ ఆకారపు నవీన్ చల్ల సత్యనారాయణలి పలువురు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట



గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఆదివారం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా సీఎం కప్ వాలీబాల్ టీం సెలక్షన్ కోసం యాదాద్రి నల్గొండ సూర్యాపేట జిల్లాలకు సంబంధించిన టోర్నమెంట్ కం సెలక్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా వాలీబాల్ టీం సెలక్షన్ చేసి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రాష్ట్ర స్థాయి ఈనెల 27 నుండి 30వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి వాలీబాల్ టీంను సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోతుందని పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరధృడత్వానికి క్రమశిక్షణకు తోడ్పడతాయన్నారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని బాగా ఆడి ఉమ్మడి జిల్లాకు మంచి పేరు తేవాలని అదనపు కలెక్టర్ క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ రామచంద్రరావు, హెచ్డిఎఫ్ సెక్రటరీ ఆజాం బాబా, టి.యస్ పేట అధ్యక్షుడు మల్లేష్, సెక్రెటరీ శ్రీనివాస్, విశ్వజ్ఞ చారి, టీజీపీ ఈ టి ఏ అధ్యక్షులు రామ్మోహన చారి, సెక్రటరీ సీతారాం రెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, ఏడుకొండలు, మైసయ్య, రవి, కార్యాలయ సిబ్బంది రవితేజ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

కళాకారులందరికీ ఉద్యోగ అవకాశాల కల్పన హర్షణీయం



- సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమ కళాకారులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పొందుపరిచి దానికి అనుగుణంగా శీతాకాల సమావేశాల్లో శాసనమండలిలో ప్రస్తావించడం హర్షణీయమని ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి, సీనియర్ నాయకులు నకిరేకంటి చిరంజీవి, టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా గౌరవ అధ్యక్షులు చెరుకు శైలేందర్‌లు అన్నారు. ఆదివారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన నిజమైన కవులను కళాకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి కళాకారుల ఉసురు పోసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమ కళాకారులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పొందుపరిచిందని ఈ మేరకు శీతాకాల సమావేశాల్లో శాసనమండలిలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ఉద్యమం కోసం గొంగడి ధరించి కాలు గజ్జల సవ్వడి తో పాటలు పాడిన నిజమైన కళాకారులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రస్తావించడం ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేశారని కొనియాడారు. అందుకే మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా కళాకారులు ఆకారపు ఉపేందర్,మల్లెపాక లింగయ్య, బోయిల్ల వెంకటమ్మ, ములకలపల్లి సంతోష,ఉయ్యాల శివరామకృష్ణ,ఇరుగు వెంకన్న, గంట నాగలక్ష్మి,జెల్ల సువర్ణ,సారగుండ్ల శ్రీను, కంకణాల అంజి,క్రాంతి, సూరారపు మహేష్, భానోత్ శాంతి,కంచి సరిత, కొణిదల లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బేడీలు వేసుకుని వికలాంగుల నిరసన

- మహిళాశిశు సంక్షేమ శాఖనుంచి వికలాంగుల సంక్షేమ శాఖను వేరు చేయాలని డిమాండ్

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



తెలంగాణ రాష్ట్రంలో ఏండ్ల తరబడి మహిళా శిశు సంక్షేమ శాఖలో బందీఅయి ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖకు తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విముక్తి కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని, రూ.3000 కోట్ల నిధులు కేటాయించి వికలాంగుల సంక్షేమానికి పాటుపడాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూర్ ఎస్ మండలం మంగళ్ తండాలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్‌రెడ్డితో కలిసి చేతులకు బేడీలు వేసుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక శాఖగా ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి కేసీఆర్ ప్రభుత్వం కుట్రపూరితంగా మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసి వికలాంగులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాడు వికలాంగుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను తీసుకురావడంతో పాటు వికలాంగుల కార్పొరేషన్ కు చైర్మెన్ సహితం నియమించారని అలాంటి సంక్షేమ శాఖను కేసీఆర్ ప్రభుత్వం కొత్త జిల్లాల సాకుతో మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని వెంటనే కెసిఆర్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగించాలని డిమాండ్ చేసిన నాటి టిడిపి ఎమ్మెల్యే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుని హోదాలో తమ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వెంటనే వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఏడాది పాలన పూర్తి కావోస్తుందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులపై కపట ప్రేమ నటించడం ఆపి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలోనే వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూర్య సీతక్కను వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగున్ని మంత్రిగా నియమించి వికలాంగుల సంక్షేమ శాఖకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య, బాబు సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు హన్మకొండ జిల్లా ఇంచార్జ్ గోగుల శేఖర్ రెడ్డి సంఘం మండల తండ గ్రామ నాయకులు రాంబాబు నాయక్, లచ్చు నాయక్, సక్రు నాయక్ కృష్ణా నాయక్ సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అల్లు అర్జున్ పై కాంగ్రెస్‌వి కక్ష సాధింపు చర్యలు

నవతెలంగాణ-మోత్కూర్



సంధ్య థియేటర్‌లో పుష్ప 2 సినిమాచూడడానికి వచ్చి శ్రీతేజ గాయపడడం, అతని తల్లిచనిపోవడం బాధాకరమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొనతం యాకుబ్‌రెడ్డి, అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ అనుకోకుండా జరిగిన సంఘటనలో అల్లు అర్జున్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్ష సాధింపుచర్యకు పాల్పడుతున్నదన్నారు. దీనికిబాధ్యులు అయినవారిని అరెస్ట్ చేస్తున్న రేవంత్ సర్కార్ ఇటీవల మనాయకుంటలో కాంగ్రెస్ సభకారణంగా ఒక మనిషిచనిపోతే ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



స్వామి యే శరణం అయ్యప్పా, శరణం శరణం అయ్యప్పా స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలేరు పట్టణం ఆదివారం మార్మోగింది ప్రభుత్వ మాజీ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి వారి పంబా ఆరట్టు శోభాయాత్ర, మహా పడిపూజ మహోత్సవం 18 మెట్లు ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా అయ్యప్ప భక్తుల సమక్షంలో మాల ధరించిన స్వాములతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అయ్యప్ప గీతాలపన చేశారు.జ్యోతి ప్రజ్వలన చేశారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల ఆగమనంతో పల్లెటూళ్లన్ని వట్టి ఊర్లుగా మిగిలాయి

- జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు-2024లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పల్లెలే ఈ దేశానికి పట్టుగొమ్మలని,కార్పొరేట్ల ఆగమనంతో దేశంలో సగం పల్లెటూళ్లు.. పచ్చదనం పోయి వట్టి ఊర్లుగా మిగిలియాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రాఫ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు -2024 ను ఆదివారం గుట్ట లో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇవాలా మీరు 10 రాష్ట్రాల్లో ఎరువులు, మందులు లేకుండా సేంద్రియ వ్యవసాయం చేసే 115 ఉత్తమ రైతుల జంటలకు పుడమీ పుత్ర అవార్డులు అందడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే 35 మంది అధికారులకు, శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం చాలా సంతోషం అన్ని అన్నారు.ఒకప్పుడు సాగు అంటే సంతోషం..ఇవ్వాల సంక్షోభం అన్ని హితవు వ్యక్తం చేశారు. ప్రజాప్రభుత్వం రైతన్న బ్రతుకు బాగు చేయాలని 25 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేపట్టిందన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవృత్వం అండగా ఉంటుందన్నారు. అసెంబ్లీలో జరిగిన రైతు భరోసా చర్చలోనూ నేను భూమి ఉండాలే, రైతు ఉండాలే.. రైతు అడక్కునేలా కాకుండాత హక్కుగా భరోసా



ఇవ్వాలని ప్రతిపాదించానన్నారు. సంక్రాంతికి ప్రభుత్వం రైతు భరోసా వేయ్యడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. రైతుల విషయలో ఎక్కడ కూడా అసంతృప్తి కాకుండా చూస్తామన్నారు.ఈ ముప్పై యేండ్ల పారిశ్రామికీకరణ వల్ల మూసీ కాలుష్యమై నల్లగొండను చంపేస్తుంటే ఒక్కోరైతు పడుతున్న బాధ మాటల్లో చెప్పేది కాదన్నారు. దానికి అనుగుణంగా ఫ్లోరైడ్ ను శాశ్వతంగ తరిమేసేందుకు, రసాయనాలతో నిండి క్యాన్సర్లకు కారణమవుతున్న మూసీని శుద్ధీకరణ చేసేందుకు పూనుకున్నామని అన్నారు. రైతులంతా ధైర్యంగా వ్యవసాయం చేసుకునేలా చర్యలు చేపడుతామని అన్నారు. పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ కూడా త్వరలో పూర్తి అవుతుందన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ నుంచి బస్వాపూర్, గంధమల్ల ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి జిల్లా సస్యశ్యామలం చేస్తామని మంత్రి అన్నారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్పేర్‌ను సందర్శించారు.ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ రాజేష్‌చంద్ర, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ అవేజ్ చిస్తితో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలువేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతు సంక్షేమ కార్పొరేషన్ చైర్మెన్ కోదండ రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాల్వ సుజాత,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్, యాదగిరిగుట్ట, భువనగిరి మున్సిపల్ చైర్మెన్లు సుధ హేమేందర్‌గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ చైతన్య మహేందర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మెన్ నరేష్, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా శంకర్‌గౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండలకేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా బబ్బురి శంకర్‌గౌడ్, జనరల్ సెక్రెటరీ బైరగోని రమేష్,కోశాధికారిగా జెర్రిపోతుల ఉపేందర్, ,ఉపాధ్యక్షులుగా వెంకటేష్, నరేందర్,భిక్షానాయక్, నర్సింహు లును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్త చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యలపై నిరంతరం పనిచేస్తానని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం తమకున్న సమస్యలు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు కంకల సిద్దిరాజు, వివిధ మండలాల నుంచి వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపేందర్ మల్లేష్, ఆంజనేయులు, ఉస్మాన్, భిక్షనాయక్, బాలకృష్ణ, నరేందర్, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా పీఏసీఎస్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలకేంద్రంలో ఆదివారం సింగిల్ విండో చైర్మెన్ గూదె బాలనర్సయ్య జన్మదిన వేడుకలు నిర్వహి ంచారు. అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ సందీప్‌రెడ్డి ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, మైలారంరామకృష్ణ, సత్తిరెడ్డి, కుక్కుదువు రామకృష్ణ, కట్ట శ్రీకాంత్‌గౌడ్, జూపల్లి భరత్, తందు యాదగిరి, బ్రహ్మచారి, రాములు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో ఈనెల 30న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలకార్యదర్శి ఊట్కూరి నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాడు స్వాతంత్ర్యపోరాటంలో అలుపెరుగని ఉద్యమం చేసిన పార్టీ సీపీఐ అన్నారు.ఫ్యూడల్ వ్యవస్థ విముక్తి కొరకు, పీడిత వర్గాల విముక్తి కోసం అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు.దేశంలో మొట్టమొదటిసారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దాదాపు 4500 మంది తెలంగాణ కొరకు అమరులయ్యారని తెలిపారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఇటీవల దుంపల వెంకన్న మరణించగా ఆదివారం దశదిన కర్మకు వచ్చిన పదవ తరగతి స్నేహితులు వెంకన్న కుటుంబానికి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు.వెంకన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకన్న స్నేహితులు మాట్లాడుతూ స్నేహితున్ని కోల్పోవడం విచారం వ్యక్తం చేశారు. వెంకన్న కుటుంబానికి భవిష్యత్తులో పిల్లల చదువులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో పదవ తరగతి స్నేహితులు శివకోటి వరప్రసాద్, దామెర్ల అశోక్, పొన్నాల సురేష్, కన్నెబోయిన సురేష్, బొమ్మగాని రమేష్, కొలుగూరి శివకృష్ణ ,యాదగిరి సాంబయ్య, కొలుగూరి సురేష్, పొన్నాల భగత్‌సింగ్, పోతుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాష్ట్ర స్థాయి ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీలలో శ్రీహరి, ప్రేమ్‌చంద్ ఈశ్వర్ ప్రసాద్, పవన్‌కుమార్, మహిందర్, బన్నీ బాలికల్ల సాహితి, మనస్వి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు మండల ంలోని సర్వేలు గురుకుల జూనియర్ కళాశాలలో సెలక్షన్ నిర్వహించారు. సెలక్షన్స్‌కు నల్గొండ జిల్లా ఆర్చరీ అధ్యక్షులు శ్రీ విజయకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తునికి విజయసాగర్, జాతీయ ఆర్చరీ క్రీడాకారుడు దీప క్రాంతి కుమార్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా ఆర్చరీ ఇన్‌చార్జిమాదంశెట్టి వీరన్న, సూర్యాపేట ఆర్చరీ కోచ్, యాదాద్రి భువనగిరి జిల్లా సర్వేలు కోచ్ శివకుమార్ పాల్గొన్నారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.





పెండ్లి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో పట్టణకేంద్రానికి చెందిన ఎండి బద్రుద్దీన్ కూతురు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు ఎండి మోసబ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి అమేర్, జిల్లా నాయకులు ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బొడ్డు అలయ్య, లవణం రాము, రామిణీ లక్ష్మణ్, ఎండి అజాజ్, బాసాని రాజు, కల్లూరి నరేష్, ఎండి అంజాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ మాట్లాడుతూ మనువాదాన్ని దేశ ప్రజలపై రుద్దాలని చూస్తున్న కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ,భారత రాజ్యాంగ నిర్మాతను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కాసుల నరేష్, చేక్క పరశురాములు, మోరిగాడి



అంజయ్య, మాధవి, నవీన్, చింతల నాగరాజు, గొడుగు దాసు ,గనగాని రాజు ,యాసారపు ప్రసాద్, బొడ్డు కృష్ణహరి తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి



నవతెలంగాణ-మోటకొండూరు

మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జనరల్ బాడీ సమావేశం బోగారం వీరస్వామి, బొట్ల గణేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జీవో నెంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల బకాయివేతనాల కోసంప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ గ్రామ పంచాయతీలలో కార్మికులకు అందలేదన్నారు.ఆరు ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను అందించాలని వేతనాలు సరైన సమయంలో అందక కుటుంబాల పోషణభారమై అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలను పరిశు భ్రంగా ఉంచే కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం మీద తీర్మానం చేసి ముఖ్యమంత్రి పంచాయతీ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ 23 మందితో ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా ఆడేపు ఇస్తారి, అధ్యక్షుడిగా గోసంగి పరమేశ్వర్, ఉపాధక్యక్షులుగా మారబోయిన అశోక్,క్యాసగల్ల రవి, ప్రధాన కార్యదర్శిగా బోగారం వీరస్వామి, సహాయక కార్యదర్శులుగా గంధమల్ల నరసింహ, పల్లె మణెమ్మ కోశాధికారి గా బొట్ల గణేష్,కందుల సుదర్శన్, కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొట్ల అరుణ, గిరిబోయిన పెద్దలు, అంజయ్య, సర్వయ్య, యాదయ్య, కిష్టయ్య, శంకరయ్య ,లక్ష్మీనర్సయ్య, తిరుమలమ్మ, విఠల్, సైదా పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను చేపట్టాలని ధర్నా



నవతెలంగాణ-మోటకొండూరు

అసంపూర్తిగా ఉన్న కాటేపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గంధమల్ల లింగస్వామి మోత్కూర్ హైవే కాటేపల్లి రోడ్డుపై ఆదివారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు పనులు మొదలు పెట్టి పదేండ్లు అయినప్పటికీ పూర్తి కాలేదన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా పూర్తి కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు.నాంచారిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాప చేసి సంవత్సరం అయ్యింది కానీ తట్టెడు మట్టి తీయలేదన్నారు.వెంటనే పనులు ప్రారంభించాలని, అలాగే కాల్వపల్లి కొండాపురం గ్రామం మధ్యలో బిడ్జిని నిర్మించాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి ఆడెపు ఉపేందర్,కాటేపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ప్రవీన్,ప్రసాద్, శివ, దుర్గ ప్రసాద్, మహేష్,మణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా శాస్త్రవేత్తలకు, జిల్లా రైతులకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదగిరిగుట్టలోని తెలంగాణ యాదాద్రి రెడ్ల సంక్షేమ సంఘం హాల్లో జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ-గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, అమలుకు విశేష కృషి చేస్తున్న శాస్త్రవేత్తలకు, ఆచరిస్తున రైతులకు అవా ర్డులను అందజేశారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్, శాస్త్రవేత్త కె.మమతకు కిసాన్ సేవా రత్న అవార్డులు అందజేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా రైతులను కూడా ఉత్తమ రైతులుగా ఎంపిక చేసి పుడమిపుత్ర అవార్డుతో సన్మానం చేశారు.రాజపేట మండలం నెమిల గ్రామ రైతు మేకల వెంకటేశ్వరరెడ్డి, మోత్కూరు మండల గ్రామ రైతు బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి, యాదగిరిగుట్ట మండల రామోజిపేట గ్రామ రైతు నెమిల రమేశ్‌కు పుడమిపుత్ర అవార్డుతో సన్మానించామన్నారు.



సుధగాని మల్లయ్యకు ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆదివారం, హైదరాబాద్ నాగోల్‌లో తన స్వగ్రామం పారుపల్లి నివాసి సుధగాని మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పార్థివ దేహనికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

13వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు దుండిగల్ యాదగిరి,ఝాన్సీ జూమ్ సమావేశంలో సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె ఆపే ప్రసక్తి లేదన్నారు.ఎన్ని అవాంతరాలు ఎన్ని అడ్డంకులు వచ్చినా భయపడేది లేదని హెచ్చరించారు. 13నుంచి20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెట్టి చాకిరి చేయించుకుంటూ సహనాన్ని పరిశీలిస్తున్నారన్నారు. రెండు రోజుల్లో ఎలాంటి ప్రకటన రాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ పాండరి, తిరుపతి, నాగార్జున, అరుణ, సంధ్యారాణి, సునిత,దుర్గ పాల్గొన్నారు.



కస్తూర్బాగాంధీ మైనార్టీ స్కూల్ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్ క్లబ్ జోనల్ చైర్మెన్ నాంపల్లి రమేశ్- సంగీత దంపతుల పెండ్లి రోజు సందర్భంగా పట్టణకేంద్రంలోని కస్తూర్బాగాంధీ మైనార్టీ స్కూల్ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీచేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో లయన్స్ భవనంలో ప్రతి ఆదివారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్యారాణి-శ్రీనివాస్‌చారి దంపతులను సన్మానించారు. 100 ఆదివారాలు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్టు చైర్మెన్ దాచేపల్లి ప్రకాశ్‌గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి మొగుదాల రమేశ్‌గౌడ్, కోశాధికారి గోశిక కరుణాకర్, క్లబ్ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్నాథ్, ఎమ్‌డి.అత్తార్‌పాషా, కాసుల వెంకటేశం, కటికం ప్రశాంత్, వేముల నర్సింహ, సిలివేరు మంగయ్య, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, సూరోజు సత్యనారాయణచారి, నర్సింహ, జానీ పాల్గొన్నారు.



26న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 26న మేడ్చల్‌లో నిర్వహించే ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణకేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేశ్‌మహాజన్, నాయకులు చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర గౌతమ్, బొడ్డు గణేశ్, ఎర్ర శంకర్, బర్రె సుధాకర్, పిల్లి సాగర్ పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప మాలధార స్వాములకు అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో ఆదివారం డాక్టర్ సుమన్‌కల్యాణ్-దివ్య దంపతుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప మాలధార స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు అంజనేయులు, దాచేపల్లి ప్రకాశ్‌గుప్త, ఉప్పు భద్రయ్య, మల్లేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిలివేరు మంగయ్య, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేశ్‌గౌడ్, బోరెం రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ అవార్డు నాలో బాధ్యత పెంచింది

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్ అండ్ లీడర్షిప్ జాతీయ అవార్డు-2024ను ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో టీజేఎస్ అధినేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పీడిత తాడిత వర్గాల ఉన్నతి కోసం విశేష సేవలందించినందుకు జాతీయస్థాయి అవార్డు రావడం సంతోషించదగ్గ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణరాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మెన్ రామకృష్ణ గౌడ్, జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస్, ప్రముఖదీక్షితులు దైవజ్ఞ శర్మ శర్మ తదితరులు పాల్గొన్నారు.



సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన చింతల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ తండ్రి యాదగిరి ఇటీవలనే మరణించగా సురేష్ కుటుంబసభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతలవెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, జిల్లా నాయకులు కుత్తాడి సురేష్, వల్లపు విజయ్, జి.శ్రీశైలం, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మకు తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

108 సేవలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నకిరేకల్



పదేండ్లపాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం 108 సేవలను విస్మరించిందని ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో కేతేపల్లి, కట్టంగూరు మండలాలకు మంజూరైన అంబులెన్స్ 108 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి ఉన్న కాలంలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఇచ్చారని గుర్తు చేశారు.నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో త్వరలో 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, నకిరేకల్ మార్కెట్ చైర్మెన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ఏనుగు సురేష్‌రెడ్డికి ఎమ్మెల్యే కుంభం నివాళులు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి అజాద్ రోడ్డు సీనియర్ జర్నలిస్ట్ ఏనుగు సురేష్‌రెడ్డి పార్థివదేహాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండి అవేస్ చిస్తి సందర్శించి పూల మాలలేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అధికార డబ్బు మదంతో అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు

- అధికార డబ్బు మదంతో అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు
- అల్లు అర్జున్ సీఎంకు క్షమాపణ చెప్పాలి
- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పార్లమెంట్ చరిత్రలో ప్రభుత్వంలో రెండో వ్యక్తిగా ఉన్న అమిత్ షా అధికార డబ్బు మదంతో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు.గుట్టలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధం చేయాలని తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు.అన్ని వర్గాలకు న్యాయం చేయాలని బీసీ కుల గణన చేపట్టామని ఇందులో దొరలైనా కేసీఆర్ కేటీఆర్ పాల్గొనలేదన్నారు.బిజెపి నియంతల వ్యవహరిస్తూ గతంలో మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలను కూల్చిందన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను చెప్పి రెండు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు.అంబేద్కర్ పేరు ఉచ్చరించొద్దని అన్నోనికి



భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు.యాదాద్రి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఇప్పటికే రెండు వందల తొంబై కోట్లతో కాలువల పూర్తికి నిధులు మంజూరు చేశామన్నారు.త్వరలోనే గంధమల్ల టెండర్ పూర్తిచేసి ప్రాజెక్టు నిర్మిస్తామన్నారు.ఆలేరు అభివృద్ధికి కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎప్పుడు వెంటపడుతుంటాడని ఆలేరు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

అల్లు అర్జున్ సీఎంకు క్షమాపణలు చెప్పాలి

సినీ హీరో అల్లు అర్జున్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తక్షణమే క్షమాపణ చెప్పాలని మంత్రి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సీఎం హోదాలో పోలీసులు చెప్పిన వివరాలను సభలో చెబితే అల్లు అర్జున్ విలేకరుల సమావేశం పెట్టి సీఎంనే ప్రశ్నిస్తాడా అని,రాబోయే కాలంలో ఎవరికి బెనిఫిట్స్ షో ఇచ్చేది లేదని ఎక్స్ట్రా షోలు ఉండవని ,టికెట్ల చార్జీలు పెంచేది లేదన్నారు.ఇప్పటికైనా తొక్కిసలాట లో గాయపడ్డ అబ్బాయిని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.లీగల్ డిపార్ట్మెంట్ అడ్డుపడదని చెప్పడం సరికాదన్నారు.ఐకాన్ స్టార్ అరెస్టు అని ట్విట్టర్ టిల్లు గోల చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికైనా ట్విట్టర్ టిల్లులు అగ్గిపెట్టె రావు మారాలని కేటీఆర్ హరీష్‌రావు ఉద్దేశించి అన్నారు.తాము సినిమా ఇండస్ట్రీకి అండగా ఉంటామని, వాళ్లు ప్రజలకు అండగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు,ఎంపీలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్,నాయకులు చీర శ్రీశైలం, ఎల్లాంల సంజీవరెడ్డి ,గుండ్లపల్లి భరత్,ముక్కార్ల మల్లేశం,బందారపు భిక్షపతి,బూడిది భాస్కర్,బొజ్జ సాంబేష్,గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ జి.వెంకటస్వామి వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని అధికారికంగా నిర్వహిం చారు.కలెక్టర్ హనుమంతరావు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కలెక్టర్‌తో పాటుగా రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సాంఘీక సంక్షేమ అధికారి రావులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారన్నారు.ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తుందన్నారు.వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్‌సుందర్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పీవీ.రావు, కాక వెంకటస్వామిల వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి

మాల మహానాడు వ్యవస్థాపకుడు పివి రావు, పేదల పెన్నిధి కాకా వెంకటస్వామిల వర్ధంతి వేడుకలు ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాసమల్ల సుదర్శన్ మాల పీవీ.రావు, కాక వెంకటస్వామి చిత్రపటాలకు పూల మాలలేసి నివాళులర్పించారు.అనంతరం రాసమల్ల సుదర్శన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేసిన మహనీయులు పీవీ.రావు,కాక వెంకటస్వామిల పేర్లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతా యన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీలు ఐకమత్యంతో ఉండి, రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ మహనీయుల వర్ధంతి కార్యక్రమంలో మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కుశంగల రాజు, నరసింహ, బాబు, సుధాకర్, సత్యనారాయణ, శివ,దొంత సత్యం, సుమన్ పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని రేపాల విద్యుత్ సబ్ స్టేషన్ లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్సుకో ఎఈ వికాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా రేపు అనగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్ని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం వుం టుందన్నారు.ఈ అంతరాయాని కి సబ్ స్టేషన్ పరిధిలో వినియోగదారులు సహకరించాలని కోరారు.



శ్రీనివాస రామానుజన్ నూతన స్కూల్ బిల్డింగ్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ హైస్కూల్ నూతన బిల్డింగు ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ నూతన పాఠశాల బిల్డింగ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు, డైరెక్టర్లు పాండాల రాజ్‌కుమార్‌గౌడ్, దొమ్మాటి శ్రీశైలం, గ్రంథాలయ చైర్మెన్ అవేష్ చిస్తీ, మాజీ ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వడపర్తి తాజా మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.





చరిత్ర గమ్యం మలుపు తిప్పినది కమ్యూనిజం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

భారతదేశ చరిత్ర మలుపు తిప్పినది కమ్యూనిజమే అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం హుజూర్నగర్లో వంద వసంతాల ఉత్సవ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు కమ్యూనిజం భావజాలంతో ఆవిర్భవించిన తొలి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు 1925 డిసెంబర్ 26న ఏర్పాటైన పార్టీ నాటి నుండినేటి వరకు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు ఈనెల 26న పార్టీ ఆవిర్భవించిన దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాలలో జెండా ఎగరవేయాలి అన్నారు నల్లగొండలో ఎన్జీ కళాశాల గ్రౌండ్లో బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు జాతీయ కార్యదర్శి డి రాజా మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు హాజరవుతారన్నారు ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆహారోత్సవం,గణితోత్సవం

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వ పాఠశాల గంజ్ భువనగిరిలో ఘనంగా ఆహారోత్సవం, గణిత ఉత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్, రామాను జయంతి సందర్భంగా గణిత దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఈ నాగవర్ధన్ రెడ్డి, హాజరై ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్‌ను, విద్యార్థులు స్వతహాగా తయారుచేసిన గణిత టీఎల్ఎంను సందర్శించి విద్యార్థులను అడిగి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు ఎ. వి. ఎస్. ఆర్. మూర్తి, విజయశ్రీ, ఉపేంద్ర, రమణ, ఉమా, శర్మ పి సంతోష్, డి రామలింగయ్య, శ్రవన్, వాణి, శెహనాజ లు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ విజ్ఞాన సదస్సు

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ-జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును నిర్వహించడం గర్వకారణంగా ఉందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. యాదగిరిగుట్టలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ యోగ గురువు పాండు గురూజీ స్వాములవారిలింగోటం ఆధ్వర్యంలో యోగా ఆసనాలు చేశారు. యాదగిరిగుట్టలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠ జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ స్వాములవారి లింగోటం వారి ఆధ్వర్యంలో యోగ గురువు పాలకూర పాండు గురూజీ బృందంతో యోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాలకూర పాలకుర్ల పాండు పల్లం పాపయ్యగౌడ్, హరీష్, సాత్విక్, రుక్మిణి మాతాజీ మమత జ్ఞానేశ్వర్ రక్షిత మోక్షిత నందిని ధరణి తదితరులు పాల్గొన్నారు.



అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



అన్నిదానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ప్రాణదాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి వ్యక్తి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాణదాతలు ఫౌండేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ఏనుగు సురేశ్‌రెడ్డి మృతి

- పలువురు నివాళులు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరిలో సీనియర్ పాత్రికేయుడు ఏనుగు సురేష్‌రెడ్డి (56) శనివారం రాత్రి పది గంటల పదిహేను నిమిషాలకు తుది శ్వాస విడిచారు. ఆదివారం ఆయన భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి, అంతిమ యాత్ర పూలమాలలు సమర్పించి, నివాళు లర్పించారు. తాతా నగర్ స్మశాన వాటికలో దహన సంస్కరణలు జరిగాయి. నోటికి సంబంధించిన క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ జర్నలిస్టుగా తన వృత్తిలో ఎంతో ధైర్యంగా కొనసాగారు.జర్నలిస్టుగా తను ఆర్థికంగా సంపాదించాలని చూడలేకపోయినా వేలాదిమంది ప్రజల మన్ననలు పొందారు. సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉండేవారు. భువనగిరి కేంద్రంగానే దేశంలోని వివిధ రాష్ట్రాలలోని ప్రముఖులు ఎవరికైనా జన్మదిన శుభాకాం క్షలు, శ్రద్ధాంజలి ఫేస్ బుక్ ద్వారా ఇతర సోషల్ మీడియా ద్వారా శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేసి పలువురు మన్న నలు పొందారు. క్యాన్సర్ బారినపడి నోటి దవడ భాగంలో కొంత భాగం తొలగించినా ఏరోజు అధైర్య పడలేదు. దాదాపుగా పదిహేను సంవత్సరాలుగా క్యా న్సర్ వ్యాధితో ఎంతో ధైర్యంగా పోరాడారు. గుండెకు సంబంధించిన వ్యాధి తోడయ్యింది. ఎన్నోసార్లు వ్యాధి సోకిన చోట ఆపరేషన్లు జరిగినా అధైర్య పడలేదు. ఆసుపత్రిలో బెడ్ పై ఉండి కూడా తన పరిస్థితిని నిత్యం సోషల్ మీడియాలో ప్రజలకు తెలియజేసేవారు. సు దీర్ఘకాలం వార్త పత్రికలో యాదాద్రి భువన గిరి జిల్లా విలేకరిగా పనిచేశారు. ప్రస్తుతం సాక్షిపత్రికలో క్రైమ్ రిపోర్టర్ గా కొనసాగు తున్నారు.

నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

యాదాద్రి జిల్లాలోని జర్నలిస్టులంతా సామాజిక మాధ్యమాల్లో, అంతిమయాత్రలో తమ సంతాపాన్ని ప్రకటిస్తూ నివాళు లర్పించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు సురేష్ రెడ్డి అకాల మరణానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టిడబ్ల్యు జేఏఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద జిల్లా కార్యదర్శి ముత్యాల జలేందర్ పాల్గొన్నారు.సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు ఏనుగు సురేష్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి గడ్డం వెంకటేష్ పట్టణ నాయకులు గంధమల్ల మాతయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.వీరితోపాటు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, బండి జంగమ్మ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



పీవీ. రావు, గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేనివి

- మాల మహానాడు నియోజకవర్గం అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పీవీ రావు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట్‌స్వామి సేవలు మరువలేనివని మాల మహానాడు నియోజకవర్గం అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు అన్నారు. ఆదివారం పివి రావు మరియు గడ్డం వెంకట్ స్వామి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు మరియు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మాలల అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం చిత్తశు ద్ధితో కృషి చేసిన నాయకులు వారన్నారు ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఇట్టి మల్ల శ్రీను బెంజిమెన్ గొట్టేముక్కుల రాము పోతుల జ్ఞానయ్య చప్పిడి సావిత్రి దాసరి పున్నయ్య అరుణ్ కమల రాజా రెడ్డి మల్ల వినోద్ పున్నయ్య నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఫోటో లేకుండా యువజన కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ సన్మానం చేపట్టడం పూర్తిగా ఎమ్మెల్యేను అగౌరవపరచడమేనని, జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ ఫొటో లేకపోవడం, స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇవ్వకపోవడంతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన వారిపై జిల్లా నాయకత్వం చర్యలు తీసుకోవాలని మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడదల చేశారు.

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టేపు సైదులు

నవతెలంగాణ-చింతలపాలెం

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మేళ్లచెరువు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టేపు సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెల్లచెరువు మండల కేంద్రంలో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అవమానకరమైన మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత కులాల మధ్య, మతాల మధ్య



మత ఘర్షణలు పెట్టి, దేశంలో మత ఘర్షణలకు కోరుకుంటున్నారని, అమిత్‌షాని వెంటనే సస్పెండ్ చేయాలని కేంద్ర ప్రభుత్వంని డిమాండ్ చేయడం జరిగింది. భారతదేశం లౌకిక విలువలకు, కుల మత భేదాలకు ఐక్యంగా ఉన్న ఈ దేశంలో రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం చూస్తున్నారని విమర్శించినారు. భారతదేశంలో ప్రజలు ఐక్యంగా ముందుకి పోవాలని కేంద్రంలో బిజెపి వ్యవహరిస్తున్న తీరుని ప్రజలు ఎండగట్టాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మండల నాయకులు పాలేల్లి వెంకటేశ్వర్లు, గుండు సైదులు, బద్దుల సైదులు, ప్రజాసంఘాల మండల అధ్యక్షులు కార్యదర్శులు, ఆదినారాయణ, నరసింహారావు, లక్ష్మీనారాయణ, జబ్బార్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఇరుముడి పూజా మహోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి



మండలం కేంద్రంలోని అడివెంల గ్రామంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు కలకొట్ల సందీప్ ఆంజనేయ స్వామి ఇరుముడి మహెూత్సవంలో మాజీ జెడ్పీటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడివేంల, కుంచమర్తి గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు నోముల లింగయ్య, దుబ్బాక యల్లంరాజు ,నాయకులు బోయిళ్లా తిరుమల్ , కలకోట్ల శైలెందర్, బొర్రా శైలెందర్,శతకోటి కిరణ్, బొర్రా రమేష్ తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు: మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయని సూర్యాపేట మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వేను పరిశీలించి మాట్లాడినారు.సర్వే పూర్తి కాగానే అర్హులందరికీ అంచెలంచలుగా (విడతల వారిగా) ఇళ్ళులు మంజూరు కానున్నాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను ఇందిరమ్మ యాప్ లో నమోదు చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందా గోపాల్, చెరుకు వెంకన్న, గోగిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామస్తులు తలారి శివ కందుల కుశలవ రెడ్డి సూరం దామోదర్ రెడ్డి గోళ్ళ రమేష్, పల్సజానయ్య, పావురాల నాగేశ్వరరావు, కోక జాన య్య, ఎన్యుమరేటర్ మల్సూర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు ప్రతి ఒక్కరూ ఖండించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



75వ రాజ్యాంగ దినోత్సవం సెంట్రల్‌హాల్‌లో నిర్వహించుకుంటున్న సమయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం అన్యాయమని, వెంటనే ఆయన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని జాతికి క్షమాపణ చెప్పాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గుట్టలో వారు విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అని ఊరిక కే అనే బదులు ఒక దేవుని పేరు నామస్మరణ చేయొచ్చుగా అని వెటకారంగా మాట్లాడడం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను తీవ్రంగా అవమానించడమే అని వారు వ్యాఖ్యానించారు. దేశంలో అన్ని జాతులకు దిశా నిర్దేశం చేసిన వ్యక్తిపై అమీషా ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. పార్లమెంట్‌లో అదాని విషయం మణిపూర్ సంబల్ మైనార్టీలపై దాడి విషయంపై చర్చల గురించి చర్చిద్దామంటే బీజేపీ వెనుకడుగు వేసిందన్నారు.ఆ పార్టీకి భారత రాజ్యాంగం పై ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రం విషయానికొస్తే 28 రాష్ట్రాల్లో ప్రతిపక్ష నాయకులు ఉన్నప్పటికీ ఒక తెలంగాణ ప్రతిపక్ష నాయకుడు మాత్రం అసెంబ్లీకి రాడని విమర్శించారు. రాబోయే రోజుల్లో భూమిలేని వారికి రూ.12 వేలు కచ్చితంగా ఇస్తామని, సంక్రాంతి కానుకగా రైతులకు రైతు భరోసా అందిస్తామన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి సహకరిస్తున్న మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డిలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

అధికార కాంగ్రెస్‌లో ముసలం

- భగ్గుమన్న యూత్ కాంగ్రెస్ శ్రేణులు
- పాత క్యాడర్‌ను పట్టించుకోవడం లేదని మండి పాటు
- ఎమ్మెల్యే బంధు ప్రీతి విడనాడాలి ఆత్మీయ సన్మాన సభలో యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోటకొండూరు



కాంగ్రెస్ అంటే కంచు కోటగా చెప్పుకునే మండలం ఏదైనా ఉందంటే అది మొదటగా గుర్తు వచ్చేది మోటకొండూరు మండలమే ప్రస్తుతం చీలికలు వచ్చాయంటే ఔననే సమాధానాలు వినిపిస్తున్నాయి తెలంగాణ ఉద్యమం సెంటిమెంట్ ఉన్న సమయంలోనే కాంగ్రెస్ మెజార్టీ ఓట్లను దక్కించుకొని మండలంలో తిరుగులేని ఓట్లను సాధించింది అధికారం లేకపోయినా కాంగ్రెస్ శ్రేణులు చెక్కుచెదరకుండా ఆలేరు గడ్డ పై కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేసి ఎమ్మెల్యే కాదు ఏకంగా అధికారమే చేపట్టారు. అలాంటిది ప్రస్తుతం పాత క్యాడర్‌ను పట్టించుకోవడం లేదని కొత్తగా అవకాశం కోసం వచ్చిన వారిని ఎమ్మెల్యే పట్టించుకోవడం పాత క్యాడర్ గుర్రుగా ఉన్నారు. పచ్చి గడ్డి వేస్తే భగ్గు మనే రీతిలో తయారైంది స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒక వర్గం ఔనంటే మరో వర్గం కాదనే ధోరణిలో పార్టీ పరిస్థితి నెలకొంది .ఎందుకంటే పోటీ చేసే ఆశావహులు ఎవరి వెన్నుపు మొగ్గుచూపాలనే అయోమయంలో పడ్డారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ సన్మానసభ ఏర్పాటు చేశారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ బైక్‌ర్యాలీనీ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు చేపట్టి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పదేండ్ల పాటు కాంగ్రెస్ అధికారం లేకపోయినా నడిపించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పని తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఆలేరు గడ్డ పై తిరుగు లేని జెండా ఎగరవేశామని, అలాంటి వారికి యువజన కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే అంటిముట్టనట్టుగా వ్యవహరించడం బాధాకరమన్నారు.పార్టీ కోసం సైనికుల్లా పని చేసిన వారిని కాదని బంధు ప్రీతికి ప్రాధాన్యం ఇవ్వడం సరి కాదంటున్నారు.యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, వెలిమినేటి సురేష్‌ను మండల అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్య క్రమంలో వంగపల్లి మహేందర్,యండి మంజూర్, భూమండ్ల మహేశ్,కొల్లూరి వేణు, ఎరుకల గణేష్, రేగు రమేష్, భూమండ్ల బంగారి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, గ్రామశాఖ ఆనంతుల నవీన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుగ్గ పర్వతాలు,వంగపల్లి శ్రీనివాస్, ఎలిమినేటి జంగారెడ్డి, రేగు చంద్ర శేఖర్, తాళ్ళపల్లి వెంకటయ్య, కసాగు వెంకటేష్, ఎగ్గిడి వెంకటయ్య, కాంబోజు నాగరాజు, పాశం వేణుగోపాల్‌రెడ్డి, జంపాల నాగచందర్ పాల్గొన్నారు.



28 నుంచి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

- రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

డిసెంబర్ 28 నుండి 30 వరకు నల్లగొండలో జరిగే ఆరవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సంఘ జిల్లా కార్యాలయంలో మహాసభల పోస్టరు ,కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. టీఎస్ యుటిఎఫ్ గత 10 సంవత్సరాలుగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరంతరము కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. పాఠశాల విద్యా రంగంలోని అనేక సమస్యలపై నిరంతరం ప్రభుత్వానికి ప్రాతి నిధ్యాలు చేస్తూ అవసరమైన సందర్భంలో దశల వారీ పోరాట కార్యక్రమాలు ఆందోళనలను నిర్వహిస్తూ అనేక విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించిందని వివరించారు.డిసెంబర్ 28వ తారీఖున జరిగే విద్యా సదస్సులో ప్రముఖ వక్తలు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ , ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ , జేఎన్యు విద్యార్థి సంఘ పూర్వ అధ్యక్షులు ఆయిషి గోష్ విద్యారంగ సమస్యల పరిష్కారం తోపాటు అనేక అంశాలపై మాట్లాడుతారని పేర్కొన్నారు. కావున ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై మహాసభలు విజయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు బి ఆడం, వి రమేష్ ,సిహెచ్ రమేష్ , డి లాలు ,డి శ్రీనివాసచారి, ఆర్ శ్రీను, పి అభినవ్, బి ఆనంద్, ఏ సీనయ్య ,ఆర్ సత్యనారాయణ, పి ప్రవీణ్ కుమార్ ,బి పాపిరెడ్డి, ఎస్ సైదా, బి చంద్రు తదితరులు పాల్గొన్నారు.



'క్రీడల్లో గెలుపోటములు సహజం'

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని అలవర్చు కోవాలని భానుపురి ప్రీమియర్ లీగ్ సీజన్ 1 రాష్ట్ర స్థాయి పోటీల మొదటి బహుమతి లక్ష రూపాయల దాత శ్రీరామ్ సాయిరాం అన్నారు. ఆదివారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భానుపూరి ప్రీమియర్ లీగ్ సీజన్1 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకోని తమ ఆటకు పదును పెట్టుకోవాలన్నారు. ఎలాంటి మేనేజ్మెంట్ కమిటీ లేకుండా లక్ష రూపాయల బహుమతితో పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి క్రీడలు ఏర్పాటు చేసుకున్న క్రీడాకారులను ఆయన అభినందించారు. పది రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలకు రాష్ట్ర వ్యాప్తంగా 27జట్లు రావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శ్రీరాం సాయిరాం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడాకారులంతా కలసి భారీ కేక్ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ బహుమతి దాత గ్లోబల్ కంటి ఆసుపత్రి వైద్యులు నాతాల క్రాంతికుమార్రెడ్డి, ఉయ్యాల ఉపేందర్, హెడ్ కానిస్టేబుల్ బోస్క సుధాకర్, ఆర్గనైజర్స్ సతీష్, శ్రీకాంత్ తో పాటు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.



300 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

నవతెలంగాణ-తుంగతుర్తి

నిషేధిత నల్ల బెల్లం అక్రమంగా వాహనంలో తరలిస్తుండగా ఆదివారం తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల ఎక్స్ రోడ్డు వద్దఎక్సైజ్,టాస్క్ ఫోర్స్ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. ఈ మేరకు తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు సూర్యాపేట జిల్లా టాస్క్ ఫోర్సు బృందంతో కలిసి సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా 30 వేల కిలోల నల్లబెల్లం, 100 కిలోల పటిక, 20 లీటర్ల నాటు సారాయిని అక్రమంగా MH26 CH 0075 నెంబర్ గల లారీలో తరలిస్తుండగా పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. అట్టి లారీలో ఉన్న గంగారాం అనే ఒక వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు ఏ2, ఏ3, లైన తమన వినీత్, షైక్ ఫరూక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత టాస్క్ ఫోర్సు సీఐ మల్లయ్య , ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి , రామకృష్ణ కానిస్టేబుల్ లు అంజనేయులు , కొండల్, ఇబ్రహీం,శ్రీకాంత్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బూత్ బీజేపీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-త్రిపురారం

నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జి కంకణాల నివేదిత ర ఆదేశాల మేరకు మండలం లోని అన్ని పోలింగ్ బూత్ లలో నూతన కమిటీలు ఏర్పాటు చెయ్యడం జరుగుతున్నదీ .దానిలో భాగంగానే బీజేపీ మండల అధ్యక్షులు పానుగోటి హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దదేవుల పల్లి గ్రామం లోని 259 పోలింగ్ బూత్ లో బూత్ సభ్యుల సమక్షంలో అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా అంబటి మహేష్ ను అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా జాతీయ నాయకులు, రాష్ట్ర సభ్యత్వ సహా ప్రముఖ్ గోలి మధుసూదన్ రెడ్డి హాజరు అయ్యారు అని ఆయన మాట్లాడుతూ రాబోయో స్థానిక ఎన్నికలలో బీజేపీ గెలిచే విదంగా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు.మండల ప్రధాన కార్యదర్శి కొప్పు సోమయ్య, మండల ఉపాధ్యక్షులు రెమడాలా రమేష్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు వల్లపు దాసు హుస్సేన్, మండల కార్యదర్శి మామిడి మహేష్,బోస్క నాగరాజు సింగం శంకర్,సింగం లక్ష్మీనారాయణ, అంబటి మహేష్, తవడబోయిన పిచ్చయు, శిరసన గాండ్ల మహేష్,వినోద్, గుండాల నాగరాజు, సింగం సాయిలు బూత్ లోని సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి అయ్యప్పలో దేవుడు కనిపిస్తాడు



- చోల్లేరులో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం
- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఎవరైతే అయ్యప్ప కొండకు పోరో, ఎవరైతే స్వామివారిని దర్శించుకోరో వారందరికీ ఈ ప్రతి ఒక్క అయ్యప్పలో అయ్యప్ప స్వామి కనిపిస్తాడు అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట మండలం చోల్లేరు, అయ్యప్ప స్వాముల ఇరుముడి, పడి పూజలో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొని పడి మెట్ల పై జ్యోతిలను వెలిగించారు. అనంతరం 41రోజులు మండల దీక్ష చేసిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఊర్లో కూడా దివ్యంగా ఉండాలని కఠినమైన దీక్ష చేస్తూ స్వామివారిని చేరుకోవడానికి పెద్ద మహా పడిపూజ చేసి ఇక్కడి నుండి మనందరి ద్వారా శబరిమలై కొండలు ఎక్కడానికి పోతున్నటువంటి అయ్యప్ప స్వాములకు స్వామి శరణం స్వామి శరణం స్వామి నామస్మరణయే ముఖ్యంగా, స్వామి ఆశీస్సులే ముఖ్యంగా 41 రోజులు కఠినమైన దీక్ష చేసిన స్వాములందరిలో కూడా మనం అయ్యప్పను చూసుకోవాలని అన్నారు. స్వాములు అందరికీ కూడా అయ్యప్ప ఆశీస్సులు ఉంటాయన్నారు. ఇంత పెద్ద గ్రామంలో పట్టణ వాతావరణం ఏ ఇంట్లో చూసినా అయ్యప్ప నామస్మరణ, ఏ ఇంట్లో చూసినా అయ్యప్ప భజన కనిపిస్తుందన్నారు.అయ్యప్ప ఆశీస్సులు మన ఆలేరు నియోజకవర్గం ప్రజలకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కోక్కలకొండ అరుణ నిమ్మయ్య, కల్లెం వెంకటేష్, తోటకూరి వెంకటేష్, దప్పు మల్లేష్, చిన్నం శ్రీనివాస్, చిన్నం శ్రీకాంత్, ఈదులకంటి బాబు, గడ్డమీద శ్రీధర్, తోటకూరి శ్రీశైలం, సిద్ధిరాములు, దొంతి సారం నవీన్, బోడ శివకుమార్, కుండే సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలు, సంక్లిష్టతలను అవకాశాలుగా మార్చే సమాజ ఉపయోగకర సాధనాలు

- ఎంజీయూ ఉపకులపతి ఆచార్యఖాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పరిశోధనలు సంక్లిష్టతలను సావకాశాలుగా మార్చే సమాజ ఉపయోగకర సాధనాలు అని ఎంజీయూ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఐసీఎస్-ఎస్ఆర్ సమర్పించిన పది రోజుల రీసెర్చ్ మెథడాలజీ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి హాజరై మాట్లాడారు.మేనేజ్మెంట్ విభాగం జాతీయస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం, జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన సంస్థల నుండి అధ్యాపకులను పరిశోధకులను భాగస్వాములను చేయడం ద్వారా ఎంజీయూ ప్రతిష్ట పెంచారన్నారు. శిక్షకులలో 35శాతం స్థానిక అధ్యాపకులు ఉండడం గర్వ కారణం, జాతీయస్థాయిలో జరిగే ఏ కార్యక్రమానికైనా విలువైన మానవవనరుల అధ్యాపకుల సమూహం ఉన్నట్టుగా భావించాలన్నారు.సంక్లిష్టతలను సానుకూలతలుగా మార్చే సమాజ హితేషి సాధనాలుగా పరిశోధనలు ముందుకు సాగాలని సూచించారు. పది రోజుల పరిశోధనాల శిక్షణా కార్యక్రమం అందించిన జ్ఞానంతో ప్రతి ఒక్కరూ నాలుగు పరిశోధన పత్రాలను ప్రామాణిక జర్నల్స్ లో ప్రచురించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలను నిశితంగా పరిశీలిస్తూ సమ్మిళిత సమాజం కొరకు పరిశోధనలు సాగినప్పుడు శిక్షణా కార్యక్రమాలకు నిజమైన సార్థకతగా భావించాల్సి ఉందన్నారు. రిజిస్ట్రార్, కోర్సు కోఆర్డినేటర్ ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ జాతీయస్థాయి కార్యక్రమం ప్రేరణగా మరిన్ని కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. అనంతరం కోర్సు కోఆర్డినేటర్ మిరియాల రమేష్ పది రోజుల శిక్షణా కార్యక్రమాలలో చర్చించిన అంశాలను వివరించారు.గణాత్మకమైన పరిశోధనలు, అకాడమిక్ రైటింగ్ పరిశోధన పత్రాల ప్రచురణలు అధునాతన సాంకేతిక పద్ధతులన్నింటిని వివరించేలా 32 సెషన్లలో జరిగిన కార్యక్రమం ద్వారా పరిశోధన రంగంలో విలువైన మానవవనరులను దేశానికి అందించామన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, డా మిరియాల రమేష్, డీన్ ఆచార్య సరిత, ప్రిన్సిపాల్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, డా లక్ష్మీప్రభ, డా.సబీనా హెరాల్డ్, డా సూర్యశ్వేత, డా జక్కా సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

శాయిగూడెం బీజేపీ అధ్యక్షులుగా మహేందర్

నవ తెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం శాయిగూడెం గ్రామంలో194వబూత్ కమిటీ ఏర్పాటు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా బైరి మహేందర్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, గ్రామ ప్రధాన కార్యదర్శి కుండే గణేష్, ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద. గంగేశ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ నరేందర్, శ్రీనివాసపురం గ్రామ బూత్ అధ్యక్షులు గాదె.వాసు, చౌడబోయిన.భాను మాజీ వార్డ్ మెంబర్ బైరి.నర్సయ్య గౌడ్,సీనియర్ నాయకులు కొండ రాజిరెడ్డి, బీజేవైఎం నాయకులు ప్యారపు.శివ కుమార్, చింతకింది. శ్రీధర్, బిమగాని సంపత్ బైరి లవన్ కుమార్, గొల్లపల్లి భాను, అలేటి తరుణ్, సురేష్ పాల్గొన్నారు.


న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

- ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



2019 తర్వాత బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో ఎన్రోల్ చేసుకున్న న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక ఐలు జిల్లా కార్యదర్శి మాడపాక వెంకన్న కూమారుని వివాహానికి హాజరై న అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా న్యాయ వాదులపై దాడులు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. వెంటనే దాడులను అరికట్టాలంటే న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. న్యాయ వాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా కఠిన చట్టాలను తీసుకురావాలని పేర్కొన్నారు, సూర్యాపేట జ్యూడిషియల్ జిల్లా కోర్టులలో ఖాళీగా ఉన్న ఆఫీసర్, ఉద్యోగులను నియమించాలన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలో వచ్చిన జూనియర్ న్యాయ వాదులకు ఐదు వేలు స్టైఫండ్ ఇవ్వాలని కోరారు. మహిళా న్యాయవాదులకు ప్రత్యేక బార్ హల్ లు, సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా అధ్యక్షుడు రంగారావు, సినియర్ నాయకులు మొదుగు వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్, మీసాల శ్రీను పాల్గొన్నారు.



పిల్లలకు విద్యతోపాటు సంస్కారం అలవర్చాలి

- ప్రముఖ ఉపన్యాసకులు గరికపాట నర్సింహారావు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేడు తల్లిదండ్రులు, పిల్లలకు విద్యను అందించడంతోపాటు, దేశభక్తిని, గురువులను పెద్దలను గౌరవించడంతోపాటు, సంస్కారం అలవర్చాలని, ప్రముఖ ఉపన్యాసకులు డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు.ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం శ్రీరామకృష్ణ విద్యాలయంలో భారతీమాత జయంతి పురస్కరించుకొని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండిరాజుల శంకర్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పిల్లలకు డాక్టర్, ఇంజనీర్, ఇది చదవని, అది చదవని నిర్దేశించవద్దని తెలిపారు. వారి స్వతంత్రానికి వదిలి పెట్టాలన్నారు. ప్రాథమిక , ఉన్నత విద్య అభ్యసించే సమయంలో ప్రతి అంశంలో విద్యార్థులకు తోడుగా తల్లిదండ్రులను నిలవాలన్నారు. విస్తృతమైన మొబైల్ నెట్ కారణంగా విద్యార్థులు పెడదోవన పడుతున్నారని, తల్లిదండ్రులే వారిని సన్మార్గంలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు శారదా మాత జీవితం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ , తెలుగు ప్రజల చరిత్ర గొప్పదని కొనియాడారు.అనంతరం అఖండ గాజమాలతో, శాలువాతో, మేమేంటోతో ఆయనను ఘనంగా సన్మానించారు. గరికపాటి నరసింహారావు ప్రసంగాన్ని పట్టణ ప్రజలతో పాటు ,మండలంలోని పాలు గ్రామాలు హాజరై ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.